# కన్యాదానం

కృష్ణమూర్తిగారి కుటుంబం తరతరాలుగా ఆ గ్రామంలో పౌరోహిత్య వృత్తి ఉంది. సాధారణంగా గ్రామాల్లో పౌరోహిత్యాలు వంశపారంపర్యంగా వస్తాయి.

అసలు పౌరోహిత్యా లన్నవి హిందూమతం లోని నమ్మకాలను నిలబెట్టేవి కాబట్టి-ప్రజలందరికి పురోహితులమీద, వారికుటుంబాల మీద నమ్మకం వుంటుంది. ఫలానవారు చేయిస్తే ఆదాంపత్యం పదికాలాల పాటు నిలబడుతుందని, ఫలానావారు గృహప్రవేశంజరిపిస్తే ఆ ఇంట్లో అన్నీ శుభాలే జరుగుతాయని-ఇలా రకరకాల నమ్మకాలు....

ఏదైనా ముఖ్యమైన పనిమీద ఊరెళ్ళడం దగ్గర్నుంచి, పెళ్ళిళ్ళ వరకు అన్నింటికీ పురోహితులచేత ముహూర్తాలు పెట్టించుకుంటారు.

ఆ ఊళ్ళోనాలుగువేలమంది జనాభా వుంటారు. ఏడెనిమిది వందల గడప వుంది. ఆ ఊళ్ళో పంచవర్ణాలు ఉన్నాయి. ప్రభుత్వం ఎంత గీ పెట్టినా ఆ ఊళ్ళో వర్ణవ్యవస్థ అయిదు పాదాల మీద నడుస్తోంది. ఆ ఊరికి ప్రథమ పురోహితుడు కృష్ణమూర్తిగారు. అంటే ద్వితీయ తృతీయ పురోహితులుంటారని కాదు. ఆఊళ్లోచాలా మట్టుకు ఇళ్ళకి కృష్ణమూర్తిగారు పురోహితుడు. వాళ్ళభాషలో వాటిని ఆశ్రమాలుంటే అంతఎక్కువ సంపాదన వుంటుంది.

కృష్ణ మూర్తిగారికి ఆశ్రమాలు ఎక్కువే అన్నామే కాని, సంపాదన మాత్రం ఎక్కువగా వుండదు. దీనికి అనేక కారణాలున్నాయి.

ఆవూరి జనంలో చాలామంది. మధ్య తరగతి వాళ్ళువాళ్ళకి దైవ భక్తి, పూజాదికార్యక్రమాల మీద మక్కువ ఎక్కువే వుంటుందికాని

అర్థికంగా తట్టుకోలేనివాళ్ళు కావడంమూలాన బాలసారె నుంచి చావు దినం వరకూ అన్నీసామాన్యంగా జరిపిస్తారు.

కాస్త సంపదవున్న కుటుంబాలు వున్నా- వాళ్ళ రానురాను తిరుపతిలాంటి పుణ్యక్షేత్రాలు వెళ్ళాలనే కోరిక ఎక్కువగా పెంచుకుంటున్నారేతప్ప నిత్యకృత్యంలో పూజాదికార్యక్రమాల మీద ఎక్కువ మోజు చూపడంలేదు.

అన్నింటికీమించి నగరాల్లోను, పట్నాల్లోను పురోహితుల్లాగే 'ఇంత ఇస్తేకాని జరిపించను' అని పురోహితుడు గ్రామాల్లో శాసించేస్థితిలో వుండడు. ఎక్కడ యజమాని ఆగ్రహించి తన ఆశ్రమం మరొకరికి అప్పగించేస్తాడోనన్న భీతి ఎక్కువగా వుంటుంది.

ముఖ్యంగా కృష్ణమూర్తిగారు పరమమోహమాటస్తుడు. అంతియ్యి ఇంతియ్యి అని దేబిరించేమినిషి కాడు.

ఆయన ఆశ్రమాలన్నింటిలోకి చెలమయ్య అనే షావుకారి ఆశ్రమం పెద్దది. ఏముచేసినా కాస్త ఘనముగానే చేస్తాడు. బాగా ముట్టచెప్తాడు.

కృష్ణమూర్తిగారు పూర్వకాలం మనిషి. వృత్తిరీత్యా వచ్చిన ఛాందసం, నమ్మకాలు, మనిషిని కాలానికి అనుగుణంగా మార్చలేకపోయాయి. 'నాటుపోసినవాడు నీరుపొయ్యడా' అన్న నమ్మకంతో కుటుంబనియంత్రణ ఆపరేషన్ చేయించుకోలేదు.

వత్తునడతల్లే ఏడుగురు సంతానం. పెద్దకుర్రాడికి ఉపనయంచేసి ఇంట్లోనే స్మార్తం చెప్పి, తన వెంటే తిప్పుకుంటున్నాడు. పెద్దపిల్లని ఓ హైస్కూల్లో అటెండర్ గాని పనిచేస్తున్న బావమరిదికిచ్చి చేసాడు. రెండో పిల్ల స్వర్ణని తన అక్క గారికొడుక్కిచ్చిచెయ్యవచ్చు కదా—అనుకుంటుంటే ఆ కుర్రాడు "తాత్! తద్దినం బ్రాహ్మడి కూతుర్ని నేనుచేసు

కుంటానా?" అని ఇంగ్లీషులో ఎగిరాడని కర్ణాకర్ణిగా విని ఆ ఆలోచన మాను కున్నాడు.

పెద్దగా కూడబెట్టిందిలేదుగాని. స్వర్ణపెళ్ళి చెయ్యాలన్న తాప త్రయంఎక్కువైనది. దానికి తోడు పిల్ల గుండెమీదకుంపటిలా ఉందని భార్య చెప్పుల్లో నిప్పులుపోస్తోంది.

సంబంధాలకి తిరుగుతుంటే కాలం మారిపోయినట్లుగా ఆయనకి అనిపిస్తోంది. ప్రతివాళ్ళూ చదుకున్న పిల్లకావాలి, ఉద్యోగంచేసే పిల్ల కావాలి, అంటున్నారు. పోనీ తన వృత్తిలో ఉన్న కుర్రాణ్ణిచూసి కట్ట బెడదామంటే నాలుగు వేళ్ళు లోపలికిపోయేవాళ్ళులేరు. ఒకవేళఉన్నా వాళ్ళు తనకి అందుబాటులోలేరు.

తన ఊళ్లో ఏదో యాజ్ఞీకం ఉంది-వచ్చి సహాయపడమని గరగ పర్రులో ఉన్న మేడిచర్ల సత్యంగారు కబురంపిస్తే కృష్ణమూర్తిగారు ఆ ఊరెళ్లారు. ఆయన చెప్పిన అలమూరుదర్భా వారి సంబంధం స్వర్ణకి చూడాలని నిర్ణయించుకున్నారు.

ఎండ నకనకలాడిపోతుంది. మనుషులు బైటికిరావడానికి జంకు తున్నారు. అంతయెండలో ఆలమూరు నుంచే తిరిగివచ్చిన కృష్ణమూర్తి పెళ్లాం మంచినీళ్లిచ్చి, ద్వారబంధానికి ఆనుకుని నిలబడింది. ఆయన చుట్టు మూగిన పిల్లలతో "అలా తెరకట్టకండి. వెళ్లి ఆడుకోండి." అని కసిరి పంపించేసింది.

ఊరెళ్లొచ్చిన విషయాలు, విశేషాలు,ఆయన చెప్తాడుకదాని ఆమె కొంతసేపుమౌనంగా ఉంది. ఆయన ఎంతకీచెప్పకపోయేసరికి ఉండ బట్టలేక "ఏమైందీ! సంబంధం విషయం?" అనడిగింది.

కృష్ణమూర్తిగారు పెళ్లాం మొహంలోకి చూసి మళ్లీ కాసేపు గోడకేసి చూశాడు.

"సంబంధనికేందివ్యంగా వుంది. కుర్రాడు స్ఫురదూపి,ముక్కలు గట్టిగావచ్చు, కుటుంబం చాలా మంచిది కాని....

"ఊ ఇంకేమిటి?"

"ఆ సంబంధం తట్టుకోగలమా- అన్నది. అనుమానం"

"ఎందుచేత?"

వాళ్లు ఎనిమిది వేలదాకా అడిగేట్టున్నారు అడిగిన ఆశ్రమాలన్నీ వారివే. ఒక్కడే కొడుకు సంపాదన బాగానే వుంటుంది. అంతేకాకుండా స్వంతఇల్లు, మూడెకరాల కొంచ్రడ వున్నాయి.

తండ్రి కాస్తంత ఆశాపరుడిలా,కనిపించాడు. అంతకట్నంఇచ్చి మరో వాలుగయిదు వేలు పెళ్ళికి. ఖర్చుపెట్టాలంటే నావల్లకాని పని...."

ఆ సంబంధం తట్టుకోగలమా లేదా అన్న విషయం పక్కనపెట్టి. పిల్లపెళ్ళయిపోతేబాగుండునని భార్యకుంది.

"ఎలాగో కాలూ, చెయ్యీ కూడదీసుకుని చేసేస్తే మంచిదేమో,"
సూచన ప్రాయంగా అందావిడ.

కృష్ణమూర్తి గారికి కోపం నషాళాలన్నంటింది.

"దాని పెళ్ళిచెయ్యడానికి ఒక ఉమిటి....రెండుకాళ్లు, రెండు చేతులువలు కూడదీసుకుంటాను. కాని కాళ్లు. చేతులవల్ల పెళ్ళి కాదుగదా। పెళ్లిచెయ్యడానికి కావల్సింది డబ్బు-"

ఎవరింటో పెళ్ళిచేయించడానికి పీటెక్కినే స్వార్ణే నాకు కళ్ళల్లో మెదులుల్తుంది. నాకుబాధ్యత లేదంటావా? ఆ మాత్రం నాకు తెలియ దంటావా"

ఆయన పెళ్ళాంమీద ఇంతెత్తున ఎగిరిపడ్డారు అయినా ఆలిడ బాధ పళ్లేదు. కోపగించకో లేదు. తిరిగి ఒక్కమాట అనలేదు. చిర్నవ్వు నవ్వి ఊరుకుంది భర్తతనమీద కోపంతో గాక నిస్సహాయతతో ఎగిరి పడ్డాడని ఆమెకితెలుసు

ఆ తర్వాత తీరికగా ఒకరోజున "మీదగ్గర అరువేలదాకా ఉన్నా యంటున్నాకగా-పోనీ నాగొలుసులమ్మేద్దాం, ఎంత తెగనమ్ముకున్నా అరు వేలుదాకా వస్తుంది, రెండూ కలిపిచేసేస్తే మంచిది. అయేటికాయేడు ధరలు

పెరిగినట్టే- కట్నాలు పెరుగుతాయి. మనకి ఇప్పుడులేని అయిపేజులు అప్పుడురావు కదా- అనిమొగుడికి నచ్చజెప్పింది.

భర్త ఒప్పుకోడం. పెళ్లివారిని పిలిపించి చూపులు ఏర్పాటు చెయ్యడం, వాళ్ళకి ల్ల నచ్చడం. కట్నకానుకల విషయాలుమాట్లాడు కోడం జరిగిపోయాయి.

వియ్యంకులిద్దరూ పురోహితులు కావడంతోటి ఓ పట్టాన ముహూర్తం కుదిరిందికాదు, మరో రెండునెలలతర్వాత మంచి ముహూర్తం కుదిరిందని అప్పుడు పెళ్ళి జరిపించవచ్చని- అనుకున్నారు.

రేపోమాపో పట్నం వెళ్లిబంగారం తెగనమ్మి బట్టలువగాయిరా కొనుక్కొద్దామనుకుంటుండగానే కృష్ణమూర్తిగారి భార్యకు జబ్బుచేసింది,

ఏదో మామూలుకడుపు నొప్పేకదాని సంచికట్టు మునలయ్య చేత మందిప్పించారు....వారమైంది. పదిరోజులైంది. పదిహేనురోజులైంది మునలయ్య ,ఇండీష్లన్లు' పొడుస్తున్నాడే తప్ప రోగం నయం కాలేదు. పైగారోజురోజుకీకడుపు నొప్పి ఎక్కువవైపోయి,పాపంఆవిడ మెలికలు తిరిగిపోతోంది.

కృష్ణమూర్తిగారికి ఏమీ అంతు పట్టకుండా వుంది. అతనికి తన జాతకచక్రంతీసిలెక్కలు గుణించి చూసుకున్నాడు. రహువులో కేతువు వున్నందువల్ల వ్యయం ఎక్కువగా ఉంటుంది గాని,కళత్రనికి అనారోగ్యం చేస్తుందని శాస్త్రంలో ఎక్కడాలేదు.పిల్ల పెళ్ళి వ్యయమేకదాని సరి పెట్టు కుంటె మరి భార్య అనారోగ్యం?

పక్కింటి మేష్టారు ఓ రోజు ఆమెను చూసి "మీకేమన్నా మతి పోయిందా? పట్నం తీసికెళ్ళి ఆసుపత్రిలో చేర్చండి. ఖర్మకాలి ఆవిడ గుటుక్కుమందంటే పిల్లా, జెల్లా ఏమయిపోతారు ?" అని కేక లేశారు....

వెంటనే సుబ్బారావు అప్పారావుకి కబురంపి గుర్రంబండి కట్టించి పెళ్ళాన్ని తీసికెళ్ళి పట్నంలో ఆసుపత్రిలో చేర్పించారు.

అక్కడ డాక్టర్లు రక్తపరీక్ష, మూత్రపరీక్ష ఆ పరీక్ష ఈ పరీక్ష చేసి ఫోటోలు తీయించి, ఆపరేషన్ చెయ్యాలని నిర్ణయించారు. అదీ వెంటనే జరగాలి- ముహూర్తం కుదిరేదాకా ఆగలేమన్నారు.

“సరే- కానివ్వండి” అన్నాడు కృష్ణమూర్తిగారు.

ఆపరేషన్ జయప్రదంగా జరిగింది. డాక్టర్లు నర్సులు, తోటీలు, నౌకర్లు అద్భుతంగా సేవచేశారు.

రోగికి సర్వసుఖాలు అమర్చారు.

ఎంతో మంచివి విదేశీ మందులు వాడారు- అసలావిడ ఆపరేషన్ చేయించుకుందా అని చూసినవాళ్ళు ముక్కునవేలేసుకునేంత ఆరోగ్యంగా ఆమె తిరిగి వచ్చింది.

ఇరుగుపొరుగు, ఊరువాడా సంతోషించారు. కాశీ అన్నపూర్ణ లాంటి తల్లి, మొహాన రూపాయిబిళ్ళంత కుంకుమబొట్టుతో, పార్వతీ దేవిలా కళకళలాడిపోయే ముత్తయిదువ, అసలా వీధికే అలంకారమైన ఇల్లాలు క్షేమంగా, ఆరోగ్యంగా తిరిగివచ్చిందని అంతా ఆనందించారు.

కాని.... కాని.... కాని....

కృష్ణమూర్తిగారు కూతురు పెళ్ళికోసం కూడబెట్టిన ఆరు వేల ల్లోను, నాలుగువేలు ఖర్చయిపోయాయి....

'అయితే.... అయితే.... పెళ్ళి ఆగిపోతుందా?' స్వర్ణ దొడ్లో కరవేరు చెట్టుకింద కూర్చుని తనని తానే భయంకరమైన ప్రశ్న వేసుకుంది.

'వెధవ ప్రాణం నాలుగువేలు ఖర్చుపెట్టి నిలబెట్టుకునేకన్నా పోతే బావుండేది.' కృష్ణమూర్తిగారి భార్య, తనమీద తనకే కలిగిన అసహ్యంతో అనుకుంది.

'ఓరి అభాగ్యుడా! పిల్లపెళ్ళి ఎలా చేస్తావురా?' దూరంగా వున్న రావిచెట్టుకేసి చూస్తూ కృష్ణమూర్తిగారు తననితానే నిందించుకున్నారు

భయంకరమైన ప్రశ్నలు, నిందలు, అపహాస్యాలు- వీటివల్ల కార్యం జరగదు. 'ఏం చెయ్యాలి మరేం చెయ్యాలి.... ఏదోచెయ్యాలి- ఏం చేసైనాసరే కూతురి పెళ్ళి చేసెయ్యాలి- అసలు పెళ్ళి కుదరడమే కష్టంగా వుంది. అలాంటిది కుదిరిన పక్షంలో పెళ్ళిచెయ్యకపోవడం కన్నా దౌర్భాగ్యం మరోటి ఉండదు-' అనుకున్నారు కృష్ణమూర్తి గారు.

ఆయనకి భయంగావుంది. బాధగా వుంది. ఆత్రంగా వుంది ఆందోళనగా వుంది.

పెళ్ళి వాయిదా వెయ్యడం అంటే అప్రతిష్ట కొనితెచ్చుకోవడమే- అయినా వాయిదావేస్తే మాత్రం ఇప్పుడు లేని మర్యాదా, మాన్యాలు తర్వాత మాత్రం ఎక్కణ్ణుంచి వస్తాయి.

పోనీ పెళ్ళి రద్దుచేస్తే?

"అయ్యబాబోయ్.... ఇంకేవన్నా ఉందా- ఇహపిల్లకి జన్మలో పెళ్ళికాదు."

కృష్ణమూర్తిగారు, తనకొస్తున్న భయంకరమైన ఆలోచనలకి తానే భయపడ్డాడు.

ఆలోచించగా.... ఆలోచించ.... ఆలోచిం.... ఆయనకి ఒక్కటే దారి కనబడింది. అది తనకున్న ఏకైక స్థిరాస్తి, ముత్తాతలకాలంనాటి పాత ఇల్లు అమ్మెయ్యడం. మరి ఇల్లు అమ్మేస్తే అంతమంది పిల్లలతో బతకడం ఎలా? వాళ్ళంతా వీధినపడిపోతారు.

కృష్ణమూర్తిగారికి చెలమయ్య షావుకారు జ్ఞాపకం వచ్చేడు. అతను సంపన్నుడు. అతనికి ఏభై ఎకరాల పొలం. పెద్ద రైసుమిల్లు, ఎరువుల కొట్టు, బట్టలకొట్టు ఏవేవో వ్యాపారాలున్నాయి.

అతనికి దైవభక్తి ఎక్కువ. అతని తండ్రి పోయినప్పుడు కృష్ణమూర్తిగారికి భూదానంకింద నాలుగు సెంట్లభూమి ఇచ్చాడు.

అలా భూదానం ఇచ్చినవారు తను పొలంలో నాలుగుసెంట్లు

పురోహితుడికి రాసిచ్చేయ్యారు. దానివల్ల పురోహితుడికేం ఉపయోగం ఉండదు కొంతమంది భూదానం మింజువలె ఇంతని సొమ్ము రూపంలో ఇచ్చేస్తారు.

మరికొంతమంది దానం ఇచ్చిన భూమి తమవద్దే ఉంచుకుని ప్రతి ఏటా పంట వచ్చినప్పుడు దానిమీద వచ్చే పంట లెక్కగట్టి ఆ ధాన్యం పురోహితుడికిస్తారు. అదీ ఇదీకూడా చెయ్యకుండా ఎగ్గొటిన వాళ్ళు లేకపోలేదు. కాని చలమయ్య అలాంటివాడు కాదు. అతనికి పాప భీతి దైవభీతి ఎక్కువ.

ఏటా పంటలు రాగానే రెండు బస్తాల ధాన్యం కొలిపించి కృష్ణ మూర్తిగారింటికి పంపేస్తాడు.

తనకి దానమిచ్చిన నాలుగుసెంట్ల భూమికి ఖరీదుకట్టి రొక్కం రూపంలో ఇచ్చేస్తే ఆ సొమ్ము కూతురిపెళ్ళికి వినియోగించుకుంటాను. ఇప్పించమని చెలమయ్య షావుకార్ని కోరాలని కృష్ణమూర్తిగారు నిర్ణ యించుకున్నాడు.

నాలుగురోజులు తిరిగినా చలమయ్య షావుకారు దర్శనంకాలేదు. ఏదో వాజ్యంమీద పట్నం వెళ్ళాడని చెప్పారు. కృష్ణమూర్తిగారు తన కోరిక చలమయ్య భార్యకి చెప్పి- భర్తకుచెప్పి ఒప్పించవల్సినదిగా ప్రాధేయపడ్డాడు. ఆమె సరేనంది.

ముహూర్తం దగ్గరపడుతోంది. పెళ్ళి జరుగుతుందా లేదా అన్నది అనిశ్చితంగా వుంది.

మరో రెండురోజులు చెలమయ్య షావుకారు దర్శనం కాకపోయే సరికి- అతని వ్యాపారాలన్నీ చూస్తున్న అతని పెద్దకొడుకుని కల్సి తన విన్నపం చెప్పుకున్నారు కృష్ణమూర్తిగారు. అతనో వెకిలి నవ్వు నవ్వి "ఏం అవస్థ పడతారండీ.... నా పెళ్ళాం ఎలాగూ జబ్బుమనిషి. ఆ పిల్లని నా కొదిలెయ్యండి. నా దగ్గఘంటుంది" అన్నాడు.

అతనికి స్వర్ణంత కూతురుంది.

కృష్ణమూర్తిగారు పేలవంగా నవ్వడంతప్ప ఏమీ చెయ్యలేక పోయారు. 'బొత్తిగా పాపంరోజు లొచ్చేశాయి-' అని ఒంటరిగా గుడ్ల నీళ్ళు కుక్కుకున్నారు.

మర్నాడు చలమయ్యగారు రమ్మంటున్నారని పాలేరు వచ్చి చెప్పి వెళ్లాడు. కృష్ణమూర్తిగారికి ఆశ తళుక్కుమంది. తనప్రయత్నం ఫలించబోతోందని ఎంతో ఆనందంగా వెళ్ళారు.

ఆరోజుకూడా చెలమయ్య ఊళ్లోలేడు. అతని పెళ్ళాం "మా అత్తగారు కాశీ వెళ్లొచ్చాక గోదానం చేసుకోలేదు. రేపు మంచిదికదా-ఇద్దామనుకుంటున్నారు. పైగా పెంటపాడు సంతలో మంచి ఆవు దొరికింది, రేప్పొద్దున్నే రండి" అని చెప్పింది.

కృష్ణమూర్తిగారికి సంతోషం కలగలేదు. బెంగ కలిగింది. గోదానం ఇచ్చినవారు కనీసం ఒక్క సంవత్సరమయినా దాన్ని మేపమంటారు. వెంటనే అమ్ముకుంటే ఒప్పుకోరు. కాని ఆవుని మేపడమంటే మాటలుకాదు. ఎవర్నేనా అడిగితే కాస్త ఎండుగడ్డి ఇస్తారు కాని.... కేవలం ఎండుగడ్డితో ఆవుని మేపడం కుదరదు. పచ్చగడ్డి కావాలి. తెలగపిండి కావాలి....

"భగవంతుడా- మళ్ళీ ఇదో శాపమా!" అనుకున్నారు.

మర్నాడు గోదానం తీసుకుని ఇంటికిబైల్దేరారు. పాలేరు తాడట్టుకుని ఆవుముందు నడుస్తుంటే కృష్ణమూర్తిగారు ఆవు వెనకాలే నడుస్తూ ఇంటికి వెడుతున్నారు.

ఆవు కదలనని మొరాయిస్తోంది. పాలేరు బలవంతంగా లాక్కెడుతున్నాడు.

చెలమయ్య ఇంటినుంచి వచ్చేస్తూంటే భూదానం తాలూకు డబ్బు ఇవ్వడం కుదరదని చెలమయ్య తేల్చి చెప్పాడు.

కదలనని మొరాయిస్తున్న ఆవుని చూస్తే కృష్ణమూర్తిగారికి ఓ చిత్రమయిన ఆలోచన వచ్చింది.

'ప్రపంచంలో గోదానం, భూదానం, సువర్ణదానం, తండుల దానం, ఆఖరికి తిలదానం చెయ్యడం సులభంగా వుంది. కన్యాదానం చెయ్యడమొక్కటే కష్టమైపోయింది. ఆడపిల్ల ఇష్టపడి వెడతానంటుంటే- ఆ దానం పట్టేవాడుమాత్రం డబ్బు కావాలంటాడు - మనిషి జీవితం పశువుకన్నా హీనమైపోయింది' అనుకున్నారు.

ఆయనకి ప్రపంచరీతి, చిత్రంగా, విచిత్రంగా అనిపిస్తోంది.

— "స్వాతి" సెప్టెంబర్ 1984.

# ఆత్మ (హత్య) కథ

'బాపూ గీయనిబొమ్మవా? కృష్ణశాస్త్రి రాయని పాటవా; మా కాలేజి వార్షికోత్సవం సందర్భంగా ఓ కుర్రాడు రాసి పాడిన పాట ఇది. అది నన్ను ఉద్దేశించి రాసిన పాట అని అతనికి కాదు-నాకూ తెల్సు.... అందరికీ తెలుసు,

అతని గుండెల అంతరాంతరాలలో నామీదఉన్న అభిప్రాయాన్ని ఆరాధనని పాటరూపంలో వినిపించాడే కాని-అంతకు మించి చొరవ తీసుకొని నన్నేమీ అడగనూ లేదు. అతనువేదైనా కోరివుంటే ఏమయ్యేది అన్నది ఇప్పుడు చచ్చుప్రశ్న,